సాక్షి
రంగారెడ్డి
గురువారం । 6 । జూన్ । 2024



రైతన్నలూ.. జర భద్రం

వానాకాలం సాగుకు సమయం ఆసన్నమవుతోంది. రైతులు విత్తనాలు, ఎరువులు వీలైనంత త్వరగా సమకూర్చుకోవాలి. 8లో▸



అన్నం పెట్టిన ఇంటికే కన్నం

అన్నం పెట్టిన ఇంటికే కన్నం వేశాడు ఓ ప్రబుద్ధుడు. యజమానికే సున్నం వేయాలని చూసి చివరకు కటకటాల పాలయ్యారు. 8లో▸



కమలం శ్రేణుల్లో జోష్

లోక్ సభ ఫలితాలు బీజేపీ శ్రేణులకు కొత్త జోష్ నింపాయి. ఆ పార్టీ చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందింది. 8లో▸

న్యూస్‌రీల్

నేడు వాహనాలకు వేలం

ఆమనగల్లు: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఆమనగల్లు ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ఆవరణలో గురువారం వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమనగల్లు ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నామని.. ఆసక్తి కలిగినవారు వేలంపాటకు హాజరుకావాలని సీఐ కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఇబ్రహీంపట్నం రూరల్: న్యాయ పరిపాలనలో శిక్షణ పొందుటకు రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాలకు చెందిన అర్హులైన ఎస్సీల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారిచే గుర్తించబడిన ఇన్‌స్టిటూషన్స్, సెంట్రల్ యాక్ట్ లేదా ప్రావిజనల్ యాక్ట్ కింద ఇన్ కార్పొరేషన్ చేయబడిన, స్థాపించబడిన ఏదేని యూనివర్సిటీ నుంచి ఫ్యాకల్టీలో బేసిక్ డిగ్రీ, లా డిగ్రీ పొందినవారు అర్హులన్నారు. 1 జూలై 2024 నాటికి 23 సంవత్సరాలు నిండినవారు, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలు మించరాదు. అభ్యర్థి గతంలో ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఉండరాదు. ఎంపిక చేయబడిన అభ్యర్థులకు న్యాయ పరిపాలనలో 3 సంవత్సరాల వ్యవధికి శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రతీనెల రూ.3 వేలు స్టైఫండ్ ఇస్తారని తెలిపారు. మొదటి సంవత్సరం లా పుస్తకాలు , ఫర్నీచర్ కొనుగోలు చేసే నిమిత్తం రూ.50 వేలు మంజూరు చేస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వచ్చేనెల 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని, ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో జిల్లా సెలక్షన్ కమిటీ కలెక్టరేట్‌లో హాజరుకావాలని తెలిపారు.

సదరం స్లాట్ల విడుదల

ఇబ్రహీంపట్నం రూరల్: సదరం క్యాంపునకు హాజరయ్యే వికలాంగుల కోసం మీసేవలో స్లాట్స్ అందుబాటులో ఉంచనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండాపూర్ జిల్లా ఆస్పత్రి, కొండాపూర్ ఏరియా ఆస్పత్రుల్లో నిర్వహించే ఈ క్యాంపునకు రంగారెడ్డి జిల్లాకు చెందిన వారు మాత్రమే హాజరుకావాలన్నారు. స్లాట్స్ మీ సేవలో బుక్ చేసుకునే సదుపాయం కల్పించామన్నారు. దరఖాస్తుదారులకు క్రమసంఖ్య కేటాయించడంతో పాటు క్యాంపు తేదీ ప్రకారం మొబైల్‌కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందిస్తామన్నారు. మీ సేవలో దరఖాస్తు చేసుకున్న రశీదు, ఇంతకుముందు చూపించుకున్న డాక్టర్, మెడికల్ సర్టిఫికెట్లు ఏవైనా ఉంటే వాటితో పాటు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఫొటో తీసుకొని రావాలని తెలిపారు.

సీఎంను కలిసిన బండ్ల గణేశ్



షాద్‌నగర్: సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని సీఎం నివాసానికి వెళ్లిన బండ్ల గణేశ్ రేవంత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

డిపాజిట్లూ గోవిందా!



గ్రేటర్‌లో బొక్కబోర్లా పడిన కారు

- 4 లోక్‌సభ స్థానాల్లో గులాబీ పార్టీ పోటీ
- అభ్యర్థులకు ధరావత్తు కూడా దక్కని వైనం

సాక్షి, సిటీబ్యూరో: మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోకొచ్చే 24 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 16 స్థానాల్లో గెలుపు జెండా ఎగురవేసిన గులాబీ పార్టీ తాజా లోక్‌సభ ఎన్నికల్లో అంతటి విజయాన్ని నమోదు చేయలేకపోవడంతో పాటు ఆ పార్టీ అభ్యర్థులు దారుణంగా ఓడిపోయారు. రాజధాని నగరంతో కలగలసి ఉన్న నాలుగు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ గెలుపు సంగతి అటుంచి కనీసం రెండో స్థానంలో కూడా లేకుండా పోయారు. అంతే కాదు.. డిపాజిట్ తిరిగి పొందడానికి అవసరమైన కనీస ఓట్లను కూడా పొందలేకపోయారు. దీంతో కారు పార్టీ కార్యకర్తలు తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు.

ప్రజలు తమవెంటే ఉన్నారనుకుని..

అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలవకపోయినా గ్రేటర్ నగరంలో తమ పట్టు చెక్కు చెదరలేదని పార్టీ నేతలు భావించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించనందుకు ప్రజలు ఇప్పుడు చింతిస్తున్నారని, ప్రజలు తమ వెంటే ఉన్నారని, ఎక్కువ లోక్‌సభ సీట్లు సాధించడం ద్వారా ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు. నగరంలో తాము చేసిన అభివృద్ధి పనులతో ప్రజలు గెలిపిస్తారని, ఎక్కువమంది ఎంపీల బలంతో ఢిల్లీలోనూ సత్తా చూపుదామని ఉత్తేజపరిచారు. పార్టీ అభ్యర్థుల ప్రచార సభలకు, కేటీఆర్ రోడ్‌షోలకు హాజరైన ప్రజలను చూసి గెలుపు తమదేనని భావించారు.

చేవెళ్ల లోక్‌సభ స్థానం
మొత్తం ఓట్లు: 16,75,354
బీఆర్ఎస్ (కాసాని జ్ఞానేశ్వర్)కు వచ్చిన ఓట్లు: 1,78,968 (10.68%)

హైదరాబాద్
మొత్తం ఓట్లు: 10,80,324
బీఆర్ఎస్ (గడ్డం శ్రీనివాస్ యాదవ్)కు వచ్చిన ఓట్లు: 18,641 (1.73%)

మల్కాజిగిరి
మొత్తం ఓట్లు: 19,33,843
బీఆర్ఎస్ (రాగిడి లక్ష్మారెడ్డి)కు వచ్చిన ఓట్లు: 3,00,486 (15.54%)

సికింద్రాబాద్
మొత్తం ఓట్లు: 10,47,659
బీఆర్ఎస్ (టి.పద్మారావు)కు వచ్చిన ఓట్లు:1,29,586 (12.37%)
వీరిలో ఎవరికీ 16.66 శాతం ఓట్లు రాలేదు.

ఫలితాలను చూసి.. కంగు తిని

గ్రేటర్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల బలంతో ఎంపీ సీట్లు కూడా తమకే వస్తాయనుకున్నారు. తీరా ఫలితాలు చూస్తే అసెంబ్లీ నాటి విజయం సంగతి అటుంచి పార్టీ అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదు. మొత్తం పోలైన ఓట్లలో 1/6 (16.66 శాతం) ఓట్లు లభిస్తే అభ్యర్థులు డిపాజిట్‌గా ఉంచిన నగదు మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. అభ్యర్థులు ఆషామాషీగా పోటీ చేయ కుండా ఉండేందుకు డిపాజిట్ జమ చేసుకోవడం తెలిసిందే. డిపాజిట్ పొందడానికి అవసరమైనన్ని ఓట్లు రాకపోవడంతో బీఆర్ఎస్ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యాయి. నగరం పరిధిలోకొచ్చే నాలుగు లోక్‌సభ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల శాతం వివరాలిలా ఉన్నాయి.

వస్తున్నానమ్మా..



అరవింద్ (ఫైల్)

- ఆస్ట్రేలియా సముద్రంలో శవమై తేలిన షాద్‌నగర్‌వాసి
- కడసారి చూసేందుకు 17 రోజులుగా తల్లడిల్లుతోన్న తల్లి
- నేడు షాద్‌నగర్‌కు అరవింద్ మృతదేహం

షాద్‌నగర్: విమానాశ్రయంలో నిలబడి విదేశానికి సాగనంపిన కొడుకు అక్కడికి వెళ్లిన కొన్నాళ్లకే అదృశ్యమయ్యాడు.. అనంతరం అక్కడి సముద్రంలో మృతదేహమై తేలాడు.. ఈ విషాదం జరిగి 17 రోజులు పూర్తయింది. అప్పటి నుంచి తన కొడుకును కడసారి చూసుకోవాలని ఆ మాతృమూర్తి ఎంతగానో తల్లడిల్లుతోంది. వివరాలు.. షాద్‌నగర్ పట్టణానికి చెందిన దివంగత బీజేపీ నేత అరటి కృష్ణ, ఉషారాణి దంపతుల ఏకైక కుమారుడు అరవింద్ (35) భార్యతో కలిసి ఆస్ట్రేలియాలోని సిడ్నీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. సిడ్నీలో గతనెల 20న కారు సర్వీసింగ్ చేయించుకొస్తానని ఇంటినుంచి బయటకు వెళ్లిన అరవింద్ తిరిగిరాలేదు. ఈ క్రమంలో 24న సిడ్నీ సమీపంలోని సముద్రం ఒడ్డున శవమై కనిపించాడు. అతని కారు కూడా అక్కడే ఉండటంతో డీఎన్ఏ పరీక్ష చేయించిన పోలీసులు మృతదేహం అరవిందేనని తేల్చారు. అయితే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడా..? ఎవరైనా హత్య చేశారా..? అనే వివరాలు ఇప్పటివరకూ తెలియరాలేదు. అయితే అరవింద్ మృతదేహాన్ని ఇండియా తీసుకొచ్చేందుకు కుటుంబ సభ్యులు చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. కొడుకును చూసేందుకు ఇక్కడ తల్లి నరకయాతన అనుభవించగా.. ఒంటరిగా మిగిలిపోయిన అరవింద్ భార్య సిరివెన్నెల అతని మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు ఎన్నో కష్టాలు పడింది. చివరికి ఇరుదేశాల అనుమతితో గురువారం అరవింద్ బాడీ ఇండియాలోని అతడి స్వగ్రామానికి చేరనుంది.

స్ట్రాంగ్ రూమ్‌కు వీవీ ప్యాట్లు

అనంతగిరి: లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ముగియడంతో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన వీవీ ప్యాట్లను వికారాబాద్‌లోని తహసీల్దారు కార్యాలయం వద్ద గల స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. బుధవారం కలెక్టర్ నారాయణరెడ్డి.. ఎస్పీ కోటిరెడ్డితో కలిసి స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

8న చేప ప్రసాదం పంపిణీ

చార్మినార్/దూద్‌బౌలి: మృగశిర కార్తె సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జూన్ 8వ తేదీన చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు బుధవారం బత్తిన అనిరుధ్ గౌడ్, గౌరీ శంకర్ గౌడ్‌లు తెలిపారు. చేప ప్రసాదం తయారీలో భాగంగా ఈ నెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు దూద్‌బౌలిలోని తమ నివాసంలో సత్యనారాయణ స్వామి వ్రతం, బావి పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం 8వ తేదీ ఉదయం ఇంట్లోనే తమ కుటుంబ సభ్యులు చేప ప్రసాదాన్ని స్వీకరించిన అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తరలించి అస్తమా రోగులకు పంపిణీ చేస్తామన్నారు.

7 నుంచి ఇగ్నో పరీక్షలు

నాంపల్లి: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) టర్మ్ అండ్ ఎగ్జామినేషన్స్ ఈ నెల 7 నుంచి జులై 15 వరకు జరుగుతాయని ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ బి.రాజగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. హైదరాబాద్ బషీర్‌భాగ్‌లోని నిజాం కళాశాల, పంజాగుట్టలోని అరోరా బిజినెస్ స్కూల్, నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని మహిళా కళాశాల, చిక్కడపల్లిలోని అరోరా డిగ్రీ కళాశాల, కోఠిలోని ఎస్ఎస్ఆర్ బీఎడ్ కళాశాల, వరంగల్‌లోని ఎల్.బి.కళాశాల, ఖమ్మంలోని కవితా మెమోరియల్ కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఉంటాయని తెలిపారు. వివరాలకు 94924 51812 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

చేవెళ్లలో కమలం హవా



విజయ చిహ్నం చూపిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నాయకులు (ఫైల్)

- అసెంబ్లీ ఎన్నికల తర్వాత పూర్తిగా మారిపోయిన సీన్
- ఐదు మండలాల్లోనూ స్పష్టమైన మెజార్టీ
- ప్రముఖుల స్వగ్రామాల్లోనూ బీజేపీ వైపే ఓటర్ల మొగ్గు

చేవెళ్ల: నియోజకవర్గంలో ఎక్కడ చూసినా లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై జోరుగా చర్చ జరుగుతోంది. ఏ గ్రామంలో ఎవరికి లీడ్ వచ్చింది.. ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పోలయ్యాయి అనే అంశంపై ప్రతిఒక్కరూ చర్చించుకుంటున్నారు. అయితే ఏ గ్రామమైనా, మండలమైనా ఈ ఎన్నికల్లో బీజేపీ హవా స్పష్టంగా కనిపించిందనే చెప్పాలి. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీకి బలమైన కేడర్ అంటూ ప్రత్యేకంగా ఏమీ లేదు. గతంలో ఈపార్టీ నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులు కానీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కూడా లేరు. అలాంటి ఈ నియోజకవర్గంలో ఆ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తలపైనే పూర్తి నమ్మకంతో గత అసెంబ్లీ ఎన్నికలు, ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసింది. అయితే లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు కొంతమంది బీజేపీలోకి రావటంతో కొంత బలాన్ని పెంచుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానంగా ప్రధాని మోదీ పేరుతో ప్రజల వద్దకు వెళ్లిన బీజేపీని ప్రజలు కూడా ఆశీర్వదించారు. ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు.

ఐదు మండలాల్లోనూ స్పష్టమైన మెజార్టీ..

చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐదు మండలాలు.. నవాబుపేట, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్, చేవెళ్ల అన్నింట్లో కూడా బీజేపీకే మెజార్టీ ఓట్లు పడ్డాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్యనే ప్రధాన పోటీ ఉండగా ఈసారి సీన్ మొత్తం రివర్స్ అయిపోయింది. ప్రతీ మండలంలో బీజేపీ స్పష్టమైన మెజార్టీ కనబరిచింది.

ప్రముఖుల స్వగ్రామాల్లోనూ..

చేవెళ్ల నియోజకవర్గంలో ఉన్న ప్రముఖ నాయకుల గ్రామాల్లోనూ బీజేపీ వైపే ప్రజలు మొగ్గు చూపించారంటే బీజేపీ గాలి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య స్వగ్రామం నవాబుపేట మండలంలోని చించలపేటలో మాత్రం కాంగ్రెస్ పార్టీకి లీడ్ వచ్చింది. ఈ గ్రామంలో రెండు పోలింగ్ బూత్‌లు (33, 34) ఉండగా ఇందులో బీఆర్ఎస్ పార్టీకి 224 ఓట్లు, బీజేపీకి 232 ఓట్లు, కాంగ్రెస్‌కు 337 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 110 ఓట్ల మెజార్టీ వచ్చింది. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి స్వగ్రామం కౌకుంట్లలో బీజేపీ హవా కొనసాగింది. ఇక్కడ రెండు పోలింగ్‌బూత్‌లు (294, 295) ఉండగా బీఆర్ఎస్‌కు 216, బీజేపీకి 672, కాంగ్రెస్‌కు 415 ఓట్లు వచ్చాయి. ఇక్కడ బీజేపీకి 260 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఇక బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్వగ్రామం చేవెళ్ల మండలంలోని ధర్మసాగర్‌కు సంబంధించి గొల్లపల్లి పోలింగ్ బూత్ 274లో బీఆర్ఎస్‌కు 95, బీజేపీకి 470, కాంగ్రెస్‌కు 218 ఓట్లు వచ్చాయి. ఇక్కడ బీజేపీకి 252 ఓట్ల మెజార్టీ వచ్చింది. సొంత గ్రామంలో ఆయన్ను ప్రజలు ఆదరించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి కూడా మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లిలో ఓటుహక్కు నమోదు చేసుకోవడంతో పాటు ఇక్కడే ఇల్లు కట్టుకొని ఉంటూ ఓటు వేశారు. అయితే ఈ గ్రామంలోనూ బీజేపీకే మెజార్టీ వచ్చింది. ఇక్కడ రెండు పోలింగ్ బూత్‌లు (142, 143) ఉండగా బీఆర్ఎస్‌కు 228, బీజేపీకి 993, కాంగ్రెస్‌కు 471 ఓట్లు వచ్చాయి. ఇక్కడ బీజేపీకి 522 ఓట్ల మెజార్టీ వచ్చింది. పార్టీ ఏదైనా కాని నాయకులు ఎవరైనా ఉండని తమ ఓటు మాత్రం బీజేపీకే అన్నట్లుగా ఈ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఆదరించారని స్పష్టంగా తెలుస్తోంది.

మండలాల వారీగా పార్టీలకు వచ్చిన ఓట్లు, మెజార్టీ వివరాలు

మండలం	బీఆర్ఎస్	బీజేపీ	కాంగ్రెస్	మెజార్టీ
నవాబుపేట	3,266	12,751	10337	2,751 బీజేపీ లీడ్
శంకర్‌పల్లి	4,393	24,697	15642	9,055 బీజేపీ లీడ్
మొయినాబాద్	4,756	21,517	16,276	5,241 బీజేపీ లీడ్
షాబాద్	4,325	15,193	12,150	3,043 బీజేపీ లీడ్
చేవెళ్ల	4,265	19,620	17,273	2,347 బీజేపీ లీడ్
మొత్తం	21,005	93,778	71,678	22,100 బీజేపీ లీడ్

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని రాష్ట్ర పర్యాటక మంత్రిత్వ శాఖ సంచాలకులు కృపాకర్ రావిపాటి అన్నారు. మండల పరిధిలోని కన్హా శాంతి వనంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన శాంతివనం ఆవరణలో మొక్కలు నాటారు. అడవులను సంరక్షించాలని పిలుపునిచ్చారు.

– నందిగామ



నందిగామ: మొక్క నాటి నీరు పోస్తున్న రాష్ట్ర పర్యాటక మంత్రిత్వ శాఖ సంచాలకులు కృపాకర్

మొక్కలతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని జిల్లా డీఆర్‌డీఓ పీడీ శ్రీలత అన్నారు. మంచాల మండలంలోని తాళ్లపల్లిగూడలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆమె మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో, ప్రభుత్వ స్థలాల్లో, ప్రభుత్వం భవనాల సమీపంలో మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ సుభాషిణి, ఎంపీడీఓ బాల శంకర్, ఏపీఓ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

– మంచాల



మంచాల: మొక్క నాటుతున్న డీఆర్‌డీఓ పీడీ శ్రీలత తదితరులు

హస్తం జోరుకు.. కారు బ్రేక్!

- మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో వికసించిన కమలం
- కాంగ్రెస్ పార్టీ కొంప ముంచిన బీఆర్ఎస్ క్రాస్ ఓటింగ్!
- షాద్‌నగర్ నుంచి ఆధిక్యం కోసం తీవ్రంగా శ్రమించిన వీర్లపల్లి



షాద్‌నగర్: అసెంబ్లీ ఎన్నిల్లో ఏ మాత్రం ప్రభావం చూపని కమలం ఒక్కసారిగా ఎలా వికసించింది...? ఇదే ఎన్నికల్లో విజయభేరి మోగించిన కాంగ్రెస్ ఆ స్థాయిలో ప్రభావాన్ని చూపలేకపోవడానికి కారణం ఏమిటి...? నువ్వా... నేనా అన్న రీతిలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ఇచ్చిన బీఆర్ఎస్ ఒక్కసారిగా ఎందుకు వెనుకబడింది.. కాంగ్రెస్‌కు కారు మబ్బులు కమ్మాయా.. కమలం వికసించడానికి కారణం ఇదేనా..? పార్లమెంట్ ఎన్నికల్లో ముఖ్యంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన క్రాస్ ఓటింగ్ విషయమై ఎదురవుతున్న ప్రశ్నలు ఎన్నెన్నో... ఒకసారి తాజా లోక్‌సభ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే..

ఓటింగ్ సరళి ఎలా ఉంది..

2019 లోక్‌సభ ఎన్నికలు, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల (2023) సరళితో పోలిస్తే.. ప్రస్తుత లోక్‌సభ (2024) ఎన్నికల్లో ఓటింగ్ జరిగిన తీరు ఒక్కసారిగా ఆశ్చర్యపరుస్తోంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీ కేవలం 40,329 ఓట్లు మాత్రమే సాధించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఓట్లు 8,164 మాత్రమే. అయితే తాజా ఎన్నికల్లో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి బీజేపీకి దాదాపు 68,096 ఓట్లు పోలవ్వడంతో పాటు మహబూబ్‌నరగ్ లోక్‌సభ స్థానం నుంచి ఆపార్టీ అభ్యర్థి డీకే అరుణ భారీ విజయం సాధించారు. మరోవైపు గత అసెంబ్లీ ఎన్నికల్లో 77,817 ఓట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో 76,100 ఓట్లు పోలయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల తర్వాత నియోజకవర్గానికి చెందిన చాలామంది సర్పంచ్‌లు, ఎంపీపీ, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ ఆ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది.

క్రాస్ ఓటింగ్ జరిగిందా..?

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు పెద్దఎత్తున బీజేపీకి ట్రాన్స్‌ఫర్ అయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్‌కు నియోజవకర్గం నుంచి 70,689 ఓట్లు పోలవ్వగా.. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఇక్కడి నుంచి 31,668 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఈ వ్యత్యాసాన్ని చూస్తుంటే సుమారు 40వేల ఓట్లకు పైగా క్రాస్ ఓటింగ్ జరిగినట్లు స్పష్టం అవుతోంది. కాంగ్రెస్ పార్టీకి ఇంచుమించు అసెంబ్లీలో వచ్చిన ఓట్లే లోక్‌సభ ఎన్నికల్లోనూ వచ్చాయి. కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేసి ఇతర పార్టీల నేతలను చేర్చుకొని వంశీచంద్‌రెడ్డికి మెజార్టీ దక్కేందుకు తీవ్రంగా కృషిచేశారు.

జిల్లాలోనే రెండవ ఆధిక్యం

మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో జడ్చర్ల, షాద్‌నగర్, మహబూబ్‌నగర్, దేవరకద్ర, నారాయణపేట, కొడంగల్, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. అయితే కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లో 21,854 ఓట్లు, షాద్‌నగర్‌లో 8,004 ఓట్లు, జడ్చర్లలో 4,879 ఓట్ల మెజార్టీ లభించింది. మెజార్టీ విషయంలో షాద్‌నగర్ నియోజకవర్గం జిల్లాలో రెండవ స్థానంలో నిలిచింది. నిజానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భారీ మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగినా బీఆర్ఎస్ క్రాస్ ఓటింగ్ కాంగ్రెస్‌ను భారీగా దెబ్బతీసింది. జిల్లాలోని ఏడు నియోజవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇచ్చిన ఘనత ఒక్క షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మాత్రమే దక్కింది.

సాగు కాలం.. రైతన్నలు జర భద్రం



పత్తి విత్తనాల ప్యాకెట్లు

- విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో అప్రమత్తత అవసరం
- ప్రకటనలు చూసి మోసపోవద్దు
- గుర్తింపు పొందిన విత్తనమే మేలు

షాబాద్: వానాకాలం సాగుకు సమయం ఆసన్నమవుతోంది. రైతులు విత్తనాలు, ఎరువులు వీలైనంత త్వరగా సమకూర్చుకోవాలి. ఇదే అదునుగా విత్తన, పురుగు మందుల ప్రచారం ఊపందుకుంది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు కంపెనీలు ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్రచార ఆర్భాటాలతో అన్నదాతలను ఆకర్షించేందుకు యత్నిస్తున్నారు. ఆయా కంపెనీల యాజమాన్యాలు డీలర్లకు ప్యాకేజీలు, విదేశీ టూర్లు ఆఫర్ చేస్తున్నాయి. పత్తి విత్తనాలకు సంబంధించిన కంపెనీలు గ్రామాల్లో కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, మైక్‌ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే నకిలీ విత్తనాలు మార్కెట్లకు చేరుతున్నాయి. ఆయా కంపెనీల వలలో రైతులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో గుర్తింపు లేని లేబుల్స్‌తో నకిలీ విత్తనాలు అంటగడుతున్నాయి. వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని.. అన్ని సరిచూసుకుని కొనుగోలు చేయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. విత్తన కంపెనీపై ప్రభుత్వ నిబంధన వివరాలున్నాయో లేదో గమనించాలని చెబుతున్నారు.

అధీకృత డీలర్ల వద్దే..

- అధీకృత డీలర్ల నుంచే ఎరువులు కొనుగోలు చేయాలి.
- మిషన్ కట్టుతో ఉన్న ఎరువుల సంచులనే కొనాలి. ఒకవేళ చేతికుట్టు ఉంటే సీసం సీల్ చూసుకోవాలి.
- ప్రామాణిక పోషకాల వివరాలు, ఉత్పత్తి చేసిన సంస్థ, ఉత్పత్తిదారు పేరు ఉంటేనే కొనాలి.
- చిల్లులు పడిన, చిరిగిన ఎరువుల బస్తాలను కొనవద్దు. అన్య పదార్థాలు కలిస్తే ఆఎరువు కల్తీదిగా గుర్తించాలి.
- కొనుగోలు సమయంలో డీలర్ రికార్డులో రైతు విధిగా సతంకం చేయాలి. ఎరువుల నాణ్యతపై అనుమానం ఉంటే వెంటనే వ్యవసాయ అధికారి సహకారంతో ఎరువులను పరీక్షలకు పంపించాలి.

పురుగు మందు కొనుగోలులో జాగ్రత్తలు

- వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు, శాస్త్రవేతల సూచనల మేరకే పురుగుల మందు కొనుగోలు చేయాలి.
- పురుగు మందు డబ్బాలపై డైమండ్ ఆకారంలో పురుగు మందు స్థాయిని తెలిపే రంగులుంటాయి. అత్యంత విషపూరితమైతే ఎరుపు రంగు, విషపూరితమైతే నీలం రంగు, స్వల్ప విషపూరితమైతే ఆకుపచ్చ రంగు గుర్తులుంటాయి.
- పురుగు మందులు రెండు, మూడు రకాలు కలిపి వాడరాదు.
- వాడిన డబ్బాలు , సీసాలను ధ్వంసం చేసి గోతిలో పూడ్చాలి.
- పురుగు మందుల వాడకానికి వినియోగించిన పాత్రలను ఇతర అవసరాలకు ఉపయోగించొద్దు.

బిల్లులు భద్రపర్చుకోవాలి

- వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన అధీకృత డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి.
- బిల్లుపై విక్రయదారు పేరు, కేంద్రం, రాష్ట్ర అమ్మకపు పన్ను నంబర్, రైతు, గ్రామం పేరు, విక్రయదారు సంతకం తేదీలు, రకం పేరు, బ్యాచ్ నంబర్, గడువు తేదీలు, నికర తూకం, నికర ధర, కంపెనీ పేరు సరి చూసుకోవాలి. లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాల నుంచి విత్తనాలు కొనవద్దు.
- విత్తన ప్యాకెట్, సీసా, సంచి, డబ్బాలపై సీలు ఉందో లేదో నిర్ధారించుకోవాలి.
- కొనుగోలు చేసిన సరుకును డీలర్ వద్దే తూకం వేయించాలి.
- కొనుగోలు బిల్లులను పంట కాలం పూర్తియ్యేంత వరకు భద్రపర్చాలి.
- మొలకెత్తే దశ, పూత దశలో పంటలో లోపం కనిపిస్తే వెంటనే వ్యవసాయశాఖ అధికారిని సంప్రదించాలి.

మోసపోవద్దు



ప్రభుత్వం లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి. కొన్న విత్తనాల రసీదు తమ వద్ద పెట్టుకోవాలి. బీటీ–3 పేరిట నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు. దళారులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దు.

– గీతారెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

BUILDING & CONSTRUCTION

■ ఆద్య కన్‌స్ట్రక్షన్ ఇండ్లు 20 సం॥ Exp. గల మేస్త్రీలతో కట్టించబడును & ఇండ్ల ఆల్టరేషన్, టైల్స్, పెయింటింగ్, కాంపౌండ్ వాల్స్ కట్టించబడును. ఫోన్: 8125062459 [H-801634]

BUILDING MATERIAL

■ భవన నిర్మాణ కూల్చివేత వ్యర్థాలను GHMC వారి అధికారిక అనుమతి పొందిన సంస్థ ద్వారా సేకరించి తరలించబడును. సంప్ర: 18002030033, 7330000203 [H-778799]

LEASE COMMERCIAL

■ Liberty Circle Main Road Office Space For Long Lease In Grade A Commercial Property On 1st Floor 1735 Sft SBA 4th Floor 8000 Sqft 5th Floor 4000 Sqft with A/C Cabins Conference Rooms Pantry Decent Wash Rooms Sufficient Parking Ready to Occupy. Contact: 9989374555, 9866172688. [HA-97535]

PLOT FOR SALE

■ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు. సంప్ర: 9949695027 [H-796162]

■ గజం 2499/–కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4లైన్ల రోడ్డు ప్రక్కన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, ఫామ్ హౌస్, ఎర్రచందనం, పండ్ల మొక్కలతో 1210గజాలు (10గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర॥ 9666695886 [G-3152]

■ 2750/- Per Sq. Yds, Near balanagar, From Bangalore Highway 3 years Fruit Plants Guest House Swimming Pool Red Soil. Ph: 9347986771 [HA-32240]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-800406]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Nayeemunnisa Begum Mohd D/o Mohammed Ameer Uddin R/o 18-1-340/11/24 Gulshan Iqbal Colony, Opp Baba Nagar, Chandrayangutta, have changed my name to Nayeem Unnisa Begum [HA-35282]

■ I, Suchita R/o 1409 Pearl, My Home Jewel, Madinaguda, Hyderabad, TS - 500049, Vide Passport No: F4074584, changed my name from Suchita Rasiklal to SUCHITA. For All Records. [H-778855]

■ I, Khushboo Kumari W/o Ritesh Kumar Giri R/o Flat No 101, Sr Sudheer Reddy Residency, Janapriya West City, Miyapur, Serilingampally, K.V Rangareddy, Telangana, have changed my name to Khushboo Devi. [HA-35203]

■ I, Nanduri Venkata Narasimha Ananth Prasad S/o Srinivas Nanduri R/o H.No 2-3-698, Chanakyapuri Colony, Sainagar, Rd No. 1, Nagole, Rangareddy District, Hyderabad-500068, have changed my name to Nanduri Ananth Prasad [HA-35262]

■ I, A Chandraleela Bhavanasai D/o Purushotham, Age 37 Years, R/o Flat No. A 109, Patels Green Park, Yapral, Hyd-87, have changed my name to Sajjala Anita Reddy vide Affidavit dated 04-Jun-24 before Notary by G. Shobha, Hyd-16 [HA-97529]

LOST

■ I, M. Simeon S/o Ramireddy, H. No 12-2-64, J.P Nagar, Moosapet, Hyd, TS. Lost My Original Documents at my residence 1) APHB Transfer of Allotment orders 2) 854/2009 (Sheet 13), 3) 1146 /2010, 4) 1500/2011 of 192/LIG, Bharath Nagar registered at Balanagar SRO. And Vacant Land Sale Deed Nos: 1) 64/2009, 2) 78/ 2009 Survey Nos: 701, 714, 718, 720-724 in Pochampalle vill. registered at Bibinagar SRO. Finder call 9391026162. [HA-14362]

OLD AGE HOME

■ వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్రూం, మేడిపల్లి / ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. Eoil, బీర్యాల్ 'x' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. [H-778801]

Wanted

■ అనుభవం గల లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ నాలెడ్జ్, జీతం 10-12K సంప్ర: ఆస్ట్రాలజీ ఆఫీస్, విద్యానగర్. 7842386296 [HA-14364]

■ శ్రీనగర్ కాలనీ, సాగర్ సొసైటీలో, హౌస్ కీపింగ్‌తోపాటు Toilet క్లీనింగ్ చేయుటకు M/F, జీ: 14,000/- 9 గం॥ & మణికొండలో సె॥గార్డ్స్ కావలెను. సంప్ర: 9177364335 [H-778731]

■ గృహిణి/రిటైర్డ్/ప్రైవేట్ జాబ్ EMP సువర్ణ అవకాశం. మీకు నచ్చిన సమయంలో మీ ఇంట్లో 1 లేదా 2 గం॥ పనిచేయండి. మీకు కావలసినంత సంపాదించండి. Q: 10th. ఫీజు లేదు. ఫోన్: 9966829707 [HA-32255]

■ BiPC ల్యాబ్స్, హోం ట్యూటర్స్, రిసెప్షన్, టి॥ శా॥, ఆఫీస్ బాయ్, సైన్స్ టీచర్స్, వీడియోఎడిటింగ్, DTP, డ్రైవర్లు, సూ॥వై॥, ఆయాలు, కుక్స్, హెల్పర్స్, గార్డెన్ వర్కర్స్, జీ॥ 15-18K, ఫ్రీ హాస్టల్ - నో ఫీజు. ఫోన్: 9505288777 [H-778732]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీతం : 18K. Ph : 9160900024, 9640400073 [H-799887]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

ప్రభుత్వ భూములను అమ్మొద్దు

మొయినాబాద్: తెలంగాణ ప్రభుత్వం విలువైన భుములను అమ్మొద్దని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ విజయం సాధించడం హర్షణీయమన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలోనూ పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ప్రజా ప్రయోజనాలకోసం ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు యువకులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పద్మారావు, ఎస్సీసెల్ అధ్యక్షుడు షాబాద్ మాణిక్యం, మండల పార్టీ అధ్యక్షుడు యాదయ్యగౌడ్, నాయకులు సుభాష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, ప్రవీణ్‌కుమార్, గోపాల్, సత్యనారాయణ మూర్తి, బాబు, విష్ణుకాంత్‌రెడ్డి, రాఘవులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లోనూ విజయం సాధిస్తాం

డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్

శంషాబాద్: ప్రజామద్దతుతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ సరళిపై బుధవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పి. సంజయ్ యాదవ్ అధ్యక్షతన వైఎన్నార్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మెజార్టీ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నేతలు సొంత పార్టీని గాలికొదిలేసి బీజేపీకి మేలు చేయడంతోనే కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయం సాధించారన్నారు. దీనిపై బీఆర్‌ఎస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు పార్టీ నేతలు మరింత శ్రమించాలని సూచించారు. కార్యక్రమంలో పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ పాల్గొన్నారు.


కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రాజు


స్వాధీనం చేసుకున్న నగదు, బంగారు నాణెం

అన్నం పెట్టిన ఇంటికే కన్నం

- పనిచేసే దుకాణంలోనే చోరీ
- రూ.3.16లక్షల నగదు, పది గ్రాముల బంగారు నాణెం స్వాధీనం
- ముగ్గురు నిందితులకు రిమాండ్

ఇబ్రహీంపట్నం: అన్నం పెట్టిన ఇంటికే కన్నం వేశాడు ఓ ప్రబుద్ధుడు. తమకు ఉపాధి కల్పించిన యజమానికే సున్నం వేయాలని చూసి చివరకు కటకటాల పాలయ్యారు. పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో బుధవారం ఏసీపీ కేవీపీ రాజు, సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐ మారయ్య విలేకరులకు చోరీ వివరాలు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం కు చెందిన వ్యాపారి నాగేశ్ మంచాల రోడ్డులో శ్రీబాలాజీ కిరాణం దుకాణం నడిపిస్తున్నాడు. ఈ దుకాణంలో మండల పరిధిలోని దండుమైలారం గ్రామానికి చెందిన సి.వినయ్‌కుమార్(19), వనపర్తి జిల్లా బజ్జాపల్లి గ్రామానికి చెందిన ఎం.పవన్‌కుమార్(22) సేల్స్‌మెన్‌లుగా పనిచేస్తున్నారు. షాప్ పై పోర్షన్‌లో నివాసముండే యజమాని తన భార్య పద్మావతితో కలిసి శనివారం రాత్రి చంపాపేటలోని కుమారుడి ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలో వారు దుకాణ కౌంటర్‌లో నగదు పెట్టి వెళ్లారు. గమనించిన వర్కర్లు డబ్బును తస్కరించాలనుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా ఓలిండకొండ గ్రామానికి చెందిన వడ్డె వెంకటేశ్(23) నగరంలోని బంజారాహిల్స్‌లో కూరగాయల విక్రయించి జీవిస్తున్నాడు. నేరచరిత్ర ఉన్న వెంకటేశ్‌తో పవన్‌కుమార్‌తో స్నేహం ఉంది. తమపై అనుమానం రాకుండా ఈ చోరీకి వెంకటేశ్‌తో చేయించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు అంగీకరించిన వెంకటేశ్ అదేరాత్రి ఎకో–వ్యాన్‌లో దుకాణం వద్దకు వచ్చాడు. వెనుక వైపున్న తలుపులు పగులగొట్టి షాపులోకి దూరి కౌంటర్‌లోని రూ.3.16లక్షల నగదు, 10 గ్రాముల బంగారం నాణెంను ఎత్తుకెళ్లాడు. ఆదివారం ఉదయం ఇంటికి వచ్చిన నాగేష్ దుకాణంలో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. రంగంలో దిగిన పోలీసులు క్లూస్ టీంను రప్పించి, సీసీ ఫుటేజీలను పరిశీలించారు. వర్కర్లపై అనుమానంతో వారి మొబైల్ ఫోన్ కాల్స్‌పై నిఘా ఉంచారు. చోరీ జరిగిన రోజు వెంకటేశ్‌కు ఎక్కువసార్లు ఫోన్లు చేసినట్లు నిర్ధారించారు. తమదైనశైలిలో విచారించాగా చోరీ విషయం బట్టబయలైంది. దొంగిలించిన సొమ్మును పంచుకునేందుకు రావాలని వర్కర్లతో వెంకటేశ్‌కు ఫోన్ చేయించి పట్టుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు 2017లో జడ్చర్ల బస్టాండ్‌లో బైక్ చోరి చేసి జైలుకెళ్లినట్లు, 2018, 2023లో బంజారాహిల్స్ చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు. బుధవారం నిందితుల వద్ద నుంచి దొంగిలించిన నగదు, బంగారు నాణేంతోపాటు వెంకటేష్ వచ్చిన ఎకో వ్యాన్‌ను, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించిన సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐ మారయ్య, కానిస్టేబుళ్లు కోటేశ్, బాబురావు, రవిలను అభినందించిన ఏసీపీ రాజు రివార్డు అందజేశారు.

కమలం శ్రేణుల్లో జోష్


మొయినాబాద్‌లో బీజేపీ శ్రేణుల సంబురాలు

- భారీ మెజార్టీ సాధించడంతో కార్యకర్తలు, నేతల్లో ఉత్సాహం
- స్థానిక సంస్థల్లోనూ పట్టు సాధించే దిశగా యత్నం

మొయినాబాద్: లోక్ సభ ఫలితాలు బీజేపీ జిల్లా శ్రేణులకు కొత్త జోష్ నింపాయి. చేవెళ్ల లోక్ సభ స్థానంలో భారీ మెజార్టీ సాధించడంతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది లోక్‌సభ స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి రానుండంతో ఆ పార్టీ నాయకులు ఉత్సాహంతో ఉన్నారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో ఐదేళ్ల క్రితం వరకు పెద్దగా పట్టు లేదు. అప్పటి అసెంబ్లీ ఎన్నికల్లో నామమాత్రపు పోటీనే చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 2లక్షల ఓట్లు పోలయ్యాయి. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ స్థానం భారీ మెజార్టీతో కైవసం చేసుకుంది. 1,72,897 ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి విజయం సాధించారు. అయితే ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీకి 38 వేల పైచిలుకు ఓట్లు మాత్రమే వచ్చాయి. కానీ పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం ఏకంగా బీజేపీ బలం భారీగా పెరిగింది. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీకి 93,778 ఓట్లు పోలయ్యాయి. నియోజవర్గంలోని అత్యధిక గ్రామాల్లో బీజేపీకే లీడ్ వచ్చింది. ప్రజలంతా బీజేపీ వైపు మొగ్గడంతో భారీ మెజార్టీతో విజయం సాధించారు.

ఉత్సాహంలో కార్యకర్తలు, నేతలు

పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించడంతో బీజేపీ నేతలు, కార్యకర్తలో ఉత్సాహం రెట్టింపు అయింది. బీజేపీ కార్యకర్తలు, నాయకులు కమిట్‌మెంట్‌తో పనిచేస్తారనే పేరుంది. వారు చేసిన పనికి తోడు ప్రజలు మోదీని విశ్వసించి బీజేపీకి ఓటు వేశారు. దీంతో గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. ర్యాలీలు నిర్వహించారు, టపాసులు కాల్చి మిఠాయి పంచుకున్నారు. ఇదే జోష్‌తో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఏది ఏమైనా పార్లమెంటు ఎన్నికల ఫలితాలు బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

వరుణయాగం అభినందనీయం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

తలకొండపల్లి: వరుణయాగం నిర్వహించడం అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెల్జాల్ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో వరుణయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై యాగంలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. వేద పండితుల వేద ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో వేద పండితులు నర్సింహ శర్మ, శ్రీనివాసామూర్తి, మురళీ శర్మ, శరత్ చంద్ర శర్మ, శ్రీరామ్, బాలకుమార్, చంద్రయ్య, సంజీవ్, కృష్ణయ్య, రమేశ్, అజీజ్, మోహన్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీలకు సన్మానం


ఎంపీ మల్లురవిని సత్కరిస్తున్న గుర్రం కేశవులు


ఎంపీ రఘువీర్‌రెడ్డిని సత్కరించిన అనంతరెడ్డి

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించిన డాక్టర్ మల్లు రవిని పార్టీకి చెందిన ఆమనగల్లు నాయకులు ఘనంగా సత్కరించారు. నగరంలోని ఆయన నివాసంలో మల్లు రవిని మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బికుమాండ్ల రమేశ్, శ్రీనునాయక్ తదితరులున్నారు.

రఘువీర్‌రెడ్డికి అభినందనలు

నల్గొండ పార్లమెంటు సభ్యుడిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన కె.రఘువీర్‌రెడ్డిని బుధవారం ఆమనగల్లు వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి సత్కరించారు. నల్గొండలో ఎంపీ రఘువీర్‌రెడ్డిని కలిసిన జక్కు అనంతరెడ్డి శాలువాతో సన మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రౌడీషీటర్‌కు రిమాండ్


పోలీసుల అదుపులో రౌడీషీటర్ ఉస్మాన్

పహాడీషరీఫ్: గతంతో జైలు జీవితం గడిపిన ఓ రౌడీషీటర్ తన తీరు మార్చుకోకుండా కత్తితో దుకాణాదారులను బెదిరిస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నాడు. విషయం తెలుసుకున్న బాలాపూర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ భూపతి తెలిపిన ప్రకారం.. మెహదీపట్నం డివిజన్ ఆసిఫ్‌నగర్‌కు చెందిన రౌడీషీటర్ ఉస్మాన్(24)పై ఇప్పటికే పలు ఠాణాల్లో 33 కేసులు నమోదయ్యాయి. 2021లో పీడీయాక్ట్ నమోదు చేయడంతో జైలు జీవితం గడిపాడు. వారం క్రితం షాహీన్‌నగర్‌లోని బంధువుల ఇంటికి వచ్చిన ఉస్మాన్ స్థానికులను బెదిరించాలనుకున్నాడు. మధ్యాహ్నం వాదే ముస్తఫా బస్తీలోని కేజీఎన్ ఫర్నీచర్ షాప్ మూసేయాలని యజమానిని కత్తి చూపి బెదిరించాడు. అంతటితో ఆగకుండా రోడ్డు వెంట వెళ్లే ప్రజలకు సైతం కత్తి చూపుతూ న్యూసెన్స్ చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతని వద్ద కత్తి, బైక్ స్వాధీనం చేసుకున్నారు.

సాగర్‌రోడ్డుపై వాహన తనిఖీలు


కంటైనర్‌ను తనిఖీ చేస్తున్న పోలీసులు

యాచారం: నాగార్జునసాగర్–హైదరాబాద్ రహదారిపై యాచారం పోలీసులు బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలు అతి వేగంగా వెళ్లడం, డ్రైవర్లు లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సీఐ శంకర్‌కుమార్ సాగర్‌రోడ్డుపై ప్రమాదాల నివారణ కోసం తనిఖీలు చేపడుతున్నారు. బక్రీద్ పర్వదినాన్ని సందర్భంగా అక్రమంగా పశువుల తరలింపును సైతం కనిపెట్టేందుకు ఈ తనిఖీలు చేపడుతున్నారు.

భర్తను బెదిరించేందుకు..

రాజేంద్రనగర్: పక్కింటి మహిళ చెప్పిన మాటలు విని భర్తను బెదిరించేందుకు ఓ మహిళ ఎలుకల మందు తాగిన ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలోని కిస్మత్‌పూర్ ప్రాంతంలో సామెల్, గోవిందమ్మ (25)లు దంపతు లు నివాసం ఉంటున్నారు. వారి ఇంటి పక్క నే ఉంటున్న ఓ మహిళ సామెల్ మరో స్త్రీతో క నిపించినట్లు గోవిందమ్మతో చెప్పింది. దీంతో భర్తను బెదిరించేందుకు ఎలుకల మందు తా గి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గుర్తించిన సామెల్ ఆమెను ఆసుపత్రికి తరలించాడు. మర్నాడు పక్కింటి మహిళ వచ్చి గో విందమ్మను పరామర్శిస్తుండగా సామెల్ ఆ మెపై దాడి పాల్పడటంతో సదరు మహిళ పో లీసులకు ఫిర్యాదు చేసింది. ఇరువురి కేసులను నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కలు నాటాలి

మణికొండ: ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి పర్యావరణాన్ని పెంపొందించాలని మణికొండ మున్సిపల్ కమిషనర్ డి. ప్రదీప్‌కుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుడా కాలనీలో రోడ్ల పక్కన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల తరఫున ప్రతి సంవత్సరం వీలైనన్ని మొక్కలను నాటుతున్నామన్నారు. వాటిని సంరక్షించటంతో పాటు మరిన్ని నాటేందుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. మనం పీల్చే గాలి పరిశుభ్రంగా ఉండాలంటే మొక్కలు తప్పనిసరి అన్నారు. రాబోయే వర్షాకాలంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.

సవరణ

పరీక్షల్లో ఫెయిలయ్యానని మనస్తాపం చెందిన ఫిజియోథెరపీ విద్యార్థిని కీర్తి(24) గత నెల 30న షాద్‌నగర్‌లోని ఇంట్లో ఆత్మహత్య చేసుకుంది. కీర్తి హైదరాబాద్‌లోని సుశ్రుత ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ అండ్ రిహాబిలిటేషన్ కాలేజీలో ఫోర్త్ ఇయర్ చదువుతోందని రాయాల్సిన చోట దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజీ అని మే 31న తప్పుగా ప్రచురితమైంది.